పురుష హృదయం

మానేపల్లి సత్యనారాయణ



ఆవన్నీ జ్ఞాపకం వచ్చి, సత్యానందానికి హృదయం బరువెక్కిపోయింది.

ఇంతజరిగే తనకి పిచ్చెత్త లేదేమో అని ఆలోచించాడు. తోచలేదు. ఒళ్ళు విరుచుకుని లేచి నుంచున్నాడు. నిలువుట్టడంలో ఖేదం కనిపించింది. తన మీద తనకే విరక్తి వేసింది.

ఏదో చెయ్యవలసింది ఉండిపోయింది.

ఏమిటో —

తెలియడం లేదు.

గోడమీ

కేలండర్లనీ చూస్తున్నాడు.

కేలండరులో

నవ్వుతున్న సినిమాతార కనిపించింది.

ఆ బొమ్మ చూసేసరికి చెయ్యవలసింది జ్ఞాపకం వచ్చినట్టయింది. పెనిసిలు తుప్పుకుని గోడ మీద రాశాడు.

''ఆడవాళ్ళంతా వచ్చిపోవాలి.''

''సా లీ''

తేలిగ్గా అనుభవించాడు. గడియారం మూడని చెబుతోంది. స్టాప్కులో కాఫీ గ్లాసులో పొసుకుని తాగి కళ్ళు మూసుకు అవందిస్తున్నాడు. కాఫీ గ్లాసు టేబిల్ మీద పెట్టి సిగరెట్టు ముట్టించాడు. పొగ తెరటాలు, తెరటాలుగా గాలిలో లీన మవుతోంది. తన మాటు చాలా తాపీగా కొయితం మీద కాళ్ళు.

''ఆడవాళ్ళకి మనసు లేదు.''

ఇప్పటికి గుండెల మీద నుంచి గొప్ప అరువు దించినట్టయింది. కుర్చీలో వెనక్కి జారి పడేసరికి కేలండరులో పొట్టిగా నిద్రగా మేల్కొన్న వాడిలాగ ''ఆడవాళ్ళకి సిగ్గు లేదు'' అని రాశాడు.

ఈ వాక్యం అతని కన్నిటికంటె తృప్తి నిచ్చింది. మానవుడి మనస్తత్వమే అంత. తా మనుకున్నది నిజమేనా అని ఒక్కసారి అనుమానం వచ్చినప్పుడు, అది ఎవరయినా చెబితే వినాలనిపిస్తుంది. ఎవరూ లేరు కనుక సత్యానందం కాయితం మీద రాసుకుని ధైర్యం తెచ్చుకున్నాడు.

లేచి తువ్వాలు కేలండరు మేకుకి చుట్టాడు. అత నిప్పుడుగ శత్రువుల్ని జయించినంత సంతోషించాడు. పాట పాడదా మనుకున్నాడు. నెమ్మదిగా కూని రాగం ప్రారంభిస్తుంటే దూరాన్నించి సినిమా రికార్డు వినిపించింది.

''ఈ చల్లని వెన్నెల రేయీ
నా మనసును దోచితివోయీ
నా రాజ
నా సొగసులు నీ కానుకలే''

సత్యానందానికి ఆనందం మరుక్కొచ్చింది.

ఆడవాళ్ళకి మనసు లేదు. అవును ఇది ఎంతబాగుంటే నిజం అనుకున్నాడు. వాళ్ళకి మనాళ్ళని నమిలి మింగడం అన్న మరోమని లేదని తీర్మానించుకున్నాడు. స్త్రీ ఎప్పుడూ మగాణ్ణి వలలో వేసుకుందికే చూస్తుంది. ఆలోచిస్తున్నాడు. సరిగ్గా అదే జరిగింది తన విషయంలోనూ —

నీదాది క్రితం నాటి మాట. తనకి కృష్ణవేణితో పరిచయ మయింది. కృష్ణవేణిని సత్యానందం మొదటి సారి చూసినప్పుడు ''ఈ అమ్మాయి అందంగా ఉంటుంది'' అనుకున్నాడు.

రెండోసారి చూసి ''చూసిన కొద్దీ చూడాలనిపిస్తోంది. ఈ అమ్మాయిలో నిద్రమేమిటో'' అనుకుని, స్వగతం చెప్పుకున్నాడు.

మూడోసారి ''ఈ అమ్మాయిని చూస్తుంటే గుండెల్లోంచి ఈ తంగీత మేమిటి? అది ఇదేనేమో జబ్బుమోనని'' అనుమానించాడు.

నాలుగోసారి తలంటి పోసుకున్న కృష్ణవేణిని చూసి ''ఎంత బావుంది! అంతి పువ్వులాగ — ముద్దు పెట్టుకుంటే బావుణ్ణు'' అనుకున్నాడు.

అయిదోసారి ముద్దుపెట్టుకునే అవకాశం వచ్చింది. కాని ముద్దు పెట్టుకో లేదు. ధైర్యం చాలింది కాదు.

ఆరోసారి ముద్దుపెట్టుకున్నాడు. అలా అనేకంటే కృష్ణవేణి అతన్ని ముద్దు పెట్టుకో నిచ్చింది అనడం సమంజసం.

సత్యానందం ఆశ్చర్యానికి అంతు లేదు. తను నిజంగా ముద్దు పెట్టుకున్నాడా అని అనుమానం వేసింది. ఎదురుగా నవ్వుతో కనిపించిన కృష్ణవేణిని చూసి ఇది నిజమే అని నిర్ధారణ చేసుకున్నాడు.

ఇట్లా సత్యానందం కృష్ణవేణిల మధ్య అనురాగం క్షణ క్షణ ప్రవర్ధమాన మయింది. పెరిగి పెరిగి అది ఉచ్ఛస్థితిని చేరుకుంది.

అలా ఉచ్ఛస్థితికి అందుకున్న నాటి లోజున ఇద్దరూ సినిమాకి వెళ్ళారు. ఆ లోజా కృష్ణవేణికి సత్యానందం రాజాధి రాజుగా కనిపించాడు. సినిమాలో కృష్ణవేణి భుజం మీద చెయ్యి వేశాడు. నవ్వులూ మృదువుగా తోసేసింది. సత్యానందం చేత్తోపాటు పలుపుట కూడా జారింది. సత్యానందానికి కళల్లో ఏవో గుచ్చుకున్నట్టయింది. కృష్ణవేణి పలుపుట్టుకున్న పలుపుట నర్మగర్భంగా తప్పు కాదా అన్నట్టు చురుక్కున చూసింది. సత్యానందానికి ఆనందం జరుపుగా ఉంటుంది గాపు పనిపించింది. సినిమా అయిపోయాక ఇళ్ళకి వెళ్ళిపోయేటప్పుడు కృష్ణవేణి సత్యానందాన్ని ముద్దు పెట్టుకుని ''టా టా'' చెప్పింది. అతని కా రాత్రి నిద్ర పట్టలేదు. చెదురుమదురుగా పట్టిన నిద్రలో కలలు.

ఆ మర్నాడే వివాహం జరిగింది.

కృష్ణవేణి ''మా నాన్న నాకు పెళ్ళి నిశ్చయించారు'' అని చెప్పింది. అతను ''అలాంటి ముద్ది తక్కువ పేలాడన పేలకు'' అన్నట్టు, గుడ్డిగ చేశాడు.

''ఎప్పుడూ —'' అన్నాడు హేళనగా సాగదీస్తూ.

''ఇప్పట్లికి సరిగ్గా ఇర్వయ్ నాలుగు రోజులు'' అన్నది.

కళ్ళ వైరం సన్నగా ఉంది. ముద్దుగా ఉంది.

ముద్దుగాఉంది. ముద్దు ముద్దుగా ఉంది.

''నాకూ పెళ్ళి నిశ్చయ మయిపోయింది నీకు తెలుసో తెలీదో కాని'' అన్నాడు సత్యానంద సందం.

''ఎప్పుడూ'' అన్నది.

''ఇప్పట్లికి సరిగ్గా ఇర్వయ్ నాలుగు రోజులు'' అన్నాడు.

మీద తల ఆనించి అట్లా అన్నప్పుడు ఆమె పెదవులు అందంగా కదిలినయ్. నోరూరిస్తున్నాయి.

''వధువు ఎవరు తెలుసా?'' అన్నాడు ఆకాశంలోకి చూస్తూ.

''నా కృష్ణ వేణి'' అన్నాడు.

అతను అందంగా ఉన్నాడు. అతని మనసు అలా అనడంలో చాలా ఆనందిం పడుతోంది. అతని కళ్ళు మరీ వెలుగ్గా ఉన్నాయి.

కృష్ణవేణి గలగలా కిలకిలా నవ్వింది.

సత్యానందం మొట్టికాయ మొట్టాడు. అతని మనసులో ప్రేమ పరవళ్ళు తొక్కుతోంది. కృష్ణవేణి నవ్వాపి చేసుకుని— ''నువ్వుతాలకాడు. నిజంగానే — మానాన్న నాకు పెళ్ళి చేసేస్తాడు అంది. ఈ సారి సీరియస్‌గా అన్నది. ఆ కళల్లో ఆందోళన.

అతనికి భయం వేసింది. కృష్ణవేణి కళల్లో నీళ్ళు చూసి నక్షత్రాలు రాలిపోయా ఏమో అనుకున్నాడు. కృష్ణ వేణి లేత పెదవులు ఒణకడం చూసి సత్యానందం ప్రాణం గిలగిల్లాడింది. కృష్ణవేణిని దగ్గరికి అదుముకొన్నాడు.

'అలా జరగదు'.

''మనం ఏక్కడికయినా వెళ్ళిపోదాం.''

ఆ మాట విని సత్యానందం ఒంట్లో విద్యుత్తు ప్రవహించినట్టయింది. కోటి సూర్యులు ఒక్క సారి వెలిగినట్టు గట్టిగా కళ్ళు మూసుకున్నాడు. కృష్ణవేణిని ఇంకా ఇంకా దగ్గరికి అదుముకున్నాడు.

ఆమెకి తాను లేనిదేమో వనిపించింది.

కృష్ణవేణి తన ఇంకా అతని లోమ్ము మీదనే ఉన్నట్టనిపించింది. సిగరెట్టు కాలిపోయి వేలి కొనని చురుక్కు మన్నది. తేలి కిటికీలోంచి బయట పారేసి సబ్బుతో మొహం కడుక్కున్నాడు. వాచీలో చిన్న ముల్లు ఆరు నంటటుకుంటోంది. బట్టలు వేసుకుని బయలుదేరాడు. రోడ్డు మీద అనేక మందితో ఒకడయ్— అనేక మంది పలెనే నడుస్తున్నాడు.

''అలా జరగదు'' అని అన్నాడే గాని అలాగే జరిగింది ఎందుకలా జరిగింది అని ఎవరయినా ప్రశ్న వెయ్యొచ్చు. ఇది సంఘం — పైగా ఎవ్రత భారతదేశం.

అయినా కృష్ణవేణి అలా చేస్తుందని సత్యానందం ఊహించుకోలేక పోయాడు, మాటవరసకయినా. తనని మోసం చేసింది. తనతో ఈ పెళ్ళి ఇష్టం లేదని చెప్పింది. జరగనివ్వ నంది నిజ్జ పడనను నమ్మపుంది.ఇది సత్యం నిత్యం అన్పిస్తుంది. నువ్వు లేకపోతే నా ప్రాణమే లేదంది. ఇన్నీ అని ఆఖరు రోజున ఉత్తరం రాసి ఏంపింది.

''ఈ పెళ్ళి ఆగేట్టు లేదు. క్షమించు.''

ఉగ్రుడయ్ బట్టు పీక్కుని బయలు దేరాడు. ఏ కారయినా తన మీంచివెళ్లిపోతే బావుణ్ణని అడ్డదిడ్డంగా నడవడం ప్రారంభించాడు. ఒక చోట అతను కారు కింద పడిపోవలసిందే. కాని సరిగ్గా ఆ కారు ఆక్కడికొచ్చి ఆగిపోయింది. వెళ్ళి ''కృష్ణ వేణి ఉందా'' అనడిగాడు,ని పనిమనిషి రహస్యంగా పిలిచి. తోసేసి పెళ్ళికూతురు ముస్తాబులో ఉన్నదని తెలిసి ఆ మేడ తిరగబడి పోకూడదా'' అనుకున్నాడు.

తెర మీద కనిపించే హీరోయిన్ కృష్ణవేణిలా మారి పోయి ''నువ్వు పిరికి వాడివి'', నిన్ను నమ్ముకున్న ఆడదాన్ని రక్షించుకోలేని నువ్వూ ఒక మొగాడివేనా'' అన్నట్టనిపించి ఉలిక్కి పడ్డాడు.

సత్యానందం కుర్చీలోంచి సగంలో లేచి పోయి బయటికి వచ్చాడు. 'ఆట' ఇంకా పావుగంట ఉండవచ్చు. సరాసరి, రూమ్‌కి వెళ్ళి తలుపు తెరిచి ఒక కాయితం మీద కృష్ణవేణి అని రాసి చింపేసి, నమిలేసి, పూసేసి కూజాలో చల్లని మంచినీళ్ళు,కాసిని తాగాడు. ఒకప్పు డట్లా రాసిన కాగితాలు, లోమ్ము మీద అంటించుకుని సంపరించిన కుమారులు, శ్రీమతి వనేతులూ బ్రహ్మ చారులూ — రకరకాల వాళ్ళు వస్తున్నారు.

''ఆడదాని పోర చూపుకూ
జగాన వోడిపోని వీరు లెవ్వరూ''

నోర్మూయ్ — అందా మనుకున్నాడు గాని అది సినిమా రికార్డు, అని గేవకం వచ్చి తమాయించుకున్నాడు. 'ఆట' ఇంకా మొదలు పెట్టలేదు. ఒక కిళ్ళీ కొనుక్కుని కటిక్కున కసిగా కొరికి, నమిలేశాడు. సిగరెట్టు ముట్టించాడు.

కాస్సేపటికి సినిమా చూస్తున్నాడు. తెరమీద బొమ్మలు మారు తున్నాయి. హీరో ఏం బాగులేదు. వాడికోయాభయ్యన్నా ఉం ఱుం. పాపం హీరోయిన్ మొన్న మొన్న వచ్చి ఉంటుంది. ఇవరయ్యో పాతికో ఉంటాయి (సినిమా వరి భాషలో అయితే టీనేజ్) ఆ అమ్మాయి హీరో పక్కన కూచోవడం—నిలబడ్డం మాటాడ్డం— పాడ్డం — ఏం ఎచ్చలేదు. ఒక చోట హీరోయిన్ను కౌగిలించుకుంటూంటే ''ఏ పిడు వెధవ అదేంపని — పాపం వసిపిల్లని చేసి'' అరుకున్నాడు. ఆ హీరోయిన్ చాలా బావుంది లోకట్ షేప్ జాకెట్టు — దానికి లోడు ఆ పయిట పూర్తిగా వేసుకున్నా బావుణ్ణు — సగం సగం పయిట— చూట్టానికి మొహమాటుపడిపోయి ఇబ్బంది పడిపోతున్నాడు.

''ఆడవాళ్ళకి సిగ్గు లేదు'' అనుకున్నాడు.

కృష్ణవేణి పాపం అలాంటిది కాదు. కృష్ణవేణి ఎప్పుడయినా ఇలాంటి వేషాలు వేసిందా? — అలా లోకట్ షేప్ జాకెట్టుతో, కృష్ణ వేణి ఒక్కసారి చూస్తే బావుణ్ణు.

అంతలో కృష్ణవేణి — ఈ క్షణంలో మలోకడి నమక్షంలో ఉంటుందని జ్ఞాపకం వచ్చేసరికి — గొల్లున ఏడుద్దా మని పించింది.

''ఆడవాళ్ళు క్రూరులు'' అనుకున్నాడు.

సత్యానందం ''నన్ను కృష్ణ వేణిఅన్యాయం చేసింది'' అనుకున్నాడు. తెర మీద కనిపించే హీరోయిన్ కృష్ణవేణిలా మారి పోయి ''నువ్వు పిరికి వాడివి'', నిన్ను నమ్ముకున్న ఆడదాన్ని రక్షించుకోలేని నువ్వూ ఒక మొగాడివేనా'' అన్నట్టనిపించి ఉలిక్కి పడ్డాడు.

సత్యానందం కుర్చీలోంచి సగంలో లేచి పోయి బయటికి వచ్చాడు. 'ఆట' ఇంకా పావుగంట ఉండవచ్చు. సరాసరి, రూమ్‌కి వెళ్ళి తలుపు తెరిచి ఒక కాయితం మీద కృష్ణవేణి అని రాసి చింపేసి, నమిలేసి, పూసేసి కూజాలో చల్లని మంచినీళ్ళు,కాసిని తాగాడు. ఒకప్పు డట్లా రాసిన కాగితాలు, లోమ్ము మీద అంటించుకుని సంపరించిన విషయం అతని కిప్పుడు జ్ఞాపకం లేదు (జ్ఞాపకం వచ్చినా బలవంతంగా మరిచి పోతాడు కూడానూ.)

అద్దంలో చూసుకుంటే — అందంగా మీసం కనిపించింది. ''నేను సుగవాన్నే— హా '' అనుకుని మీసం మీద చెయ్యి వేసు కున్నాడు. ఒకసారి ఆ మీసాన్ని కృష్ణవేణి పొగడటం జ్ఞాపకం వచ్చింది. నల్లగా పొడవుగా, సున్నితంగా, మృదువుగా ఉన్న వేళ్ళతో ఆ మీసాన్ని తడిమింది. కాసేపు రెప్పవాల్చకుండా అట్లా చూసింది.

ఆవన్నీ తలుచుకుంటే మనసు వేడెక్కుతుంది. సత్యానందం మనసు బండెడంత పోయింది. లైట్ వేసే పడుకున్నాడు. మగత నిద్రలో తాను ఆడదాన్నయిపోయినట్టు కల గని ఇంచు మించు కెవ్వుమని కేక పెడుతూ లేచాడు. తొరతొరగా అద్దం ముందు కెళ్ళి నుంచున్నాడు. మొదటి సారిగా అరని కళ్ళు అతని మీసాన్నిచూసి సయ్. (కా పూ, చొక్కా, పయిజమా, తన మొగవాడే. చాలా సేపు అట్లానే నుంచుండి పోయాడు.

కాసేపటికి ఆవలింత లొచ్చాయి.

నక్కమీద ఒరిగాడు. కాని నిద్దుర పట్ట లేదు. చాలాసేపు అ ప్పనే నుండుకుండి పోయాడు.

కాసేపటికి ఆవలింత లొచ్చాయి.

నక్క మీద ఒరిగాడు. కాని నిద్దుర పట్టలేదు. చాలాసేపు గింజుకుని, గింజుకు ని రెప్ప మూశాడు.

అతని పురుష హృదయం బరువుగా మూల్గింది. *



కార్లైట్ టూత్ పౌడర్‌తో
మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి.
చెడుశ్వాసను కూడా అరికట్టండి

కార్లైట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్ అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానితో ఉండే సున్నితమైన మెదుగునిచే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. కార్లైట్‌లోని పుష్కలమైన సురుగు నిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను దుర్గంధ కారకమురైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. అదే మరి మీ పళ్ళకు అద్భుతమైన రక్షణ!

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కార్లైట్ టూత్ పౌడర్ నేడే కొనండి.
ఒక డబ్బా నెలల తరబడి వస్తుంది!

పరిపూర్ణ దంతరక్షణ కోసం కార్లైట్ కృషిగా యాపాదించబడిన కార్లైట్ టూత్ బ్రష్ వాడండి —

TP G.26.Tb

ఆంధ్ర మీద పరాభి ప్రభావం

'1930 దాకా తెలుగు సాహిత్యం పన్న పడిపోయింది. ఆ తర్వాత మంచి దాన్ని నేను పడిపోస్తున్నాను' అన్నాడు శ్రీశ్రీ.

1930 నుండి భావకవిత్వావరణం నుండి బయటపడి, సొంత గొంతు నవరించి 1934 లో మలో ప్రపంచ గీతం ప్రపంచ ప్రజలకు ఆంధ్రభాషలో వినిపించాడు శ్రీశ్రీ.

అప్పటినుండి ఇప్పటి వరకూ ఆంధ్ర సాహిత్యాన్ని ప్రత్యేకించి కవిత్వాన్ని పడిపోయింది శ్రీశ్రీ ఆవడంలో అతిశయోక్తి లేదు. ఏ యువ కవైనా అతని ప్రభావంలో పడక తప్పలేదు. అరంభంలో ఆంధ్ర కూడ ఆ ప్రభావానికి లోనుగాక తప్పలేదు. ''నా ప్రభావం నుండి బయటపడాలి నువ్వు'' అని శ్రీశ్రీ ఆంధ్రకు సలహా ఇవ్వడం కూడ జరిగింది. ఇది 1942 కు పూర్వం సంగతి. 1942 నుండి ఆంధ్ర శ్రీశ్రీ నుండి బయట పడడం. పటాభిని ఆశ్రయించడం ఒక కవి జీవితంలో శ్రమ పరిణామం.

బాపు కవిత్వస్మృతి తిరుగుబాటుతనాలు శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణ బాబు, శిష్టాల్లా పటాభి నలుగురు నాల్గు మార్గాల్లో పడిచారు. ఆంధ్ర కవిత్వాన్ని కొత్త మలుపుల్లోకి మళ్లించారు. పరిప్రొత్త ప్రయోగాలు చేశారు. సొంత శైలీ ముద్రలు ధరించారు. అతి నవ్యతావాదులు నలుగురూ.

నవ్యతలు

1940 ప్రాంతంలో పటాభి ఆంధ్రను ఆకర్షించాడు. పటాభి అప్పటికే ముప్రసిద్ధుడు. 1939 లోనే పటాభి ''ఫీడేలు రాగాల డజన్'' వెలువడింది. లోపలంతా పటాభిలోని టెక్నిక్ చదల్కొరాలనూ, తెలుగుబాటు లెంపరితనానికి విస్తుబోతే ఆంధ్ర ఒక్కడే అతని లోని సీరియస్‌నెస్‌ని అర్థం చేసుకున్నాడు. భావకవిత్వం మీద తెలుగుబాటు చేసిన శ్రీశ్రీ శైలం పల్లెటూరి బాట పాటలు పల్లె కావ్యవస్తువుగా గ్రహించిలే పటాభి నగర జీవితాన్ని వర్ణించ పూనుకున్నాడు. శ్రీశ్రీ సాంప్రదాయిక ప్రతీకలనే వాడితే పటాభి భాషలోను, ఛందస్సులోనూ నవ్యత సాధించాడు. పటాభిలోని ఈ మిశ్రాత్మకమైన టెర్సెక్, సంకీర్ణమైన మగసిజీవనం ఆంధ్రను ఆకర్షించింది. నవ్యతనువ్యంగా నాగరిక కవిత్వాన్ని వ్రాసి చూపించిన పటాభి ఆంధ్రకు ఆదర్శంగా కనిపించాడు.

నమ్మకములోనూ, భావాభివ్యక్తిలోనూ పటాభి ప్రభావం అదిలో ఆంధ్రమీద బలంగానే పడింది. ''నా ఒక్కడి మీదనే ఆ ఇన్ఫ్లుయన్స్ ఎక్కువగా పడింది'' అని ఆంధ్ర స్వయంగా చెప్పుకోవడమూ జరిగింది.

డిటో డిటో-రైరో

1942 లో ఆంధ్ర తొలిపిలుపులు అనే తాజా గీతం వ్రాయడం, శ్రీశ్రీకి చూపించడం, 'ఇదీ నీకాస్త! ఈ సారిపో' అని శ్రీశ్రీ అనడం చా. సా. లోనికి అస్పష్టమైనగారలు కూడ 'డిటో డిటో రైటో' అవడం అప్పటి నుండి ఆంధ్ర కవిగా ముందుకు సాగడం జరిగింది.

పలువురి మెప్పుపొందిన ఆ గేయంతోనే ఆంధ్రమీద పటాభి ఇన్ఫ్లుయన్స్ ప్రారంభమైంది.

''ఓహో ఏమిటీ జీవప్రవాహం త్రిక్కిరిసిన
పిచ్చి ఉబలాటంతో క్రింద!
మనుష్యులు మోటార్లు, ప్రాణాలు,
యంత్రాలు
భుజాలు రాసుకొంటూ, ఉన్మాదంతో
పోతున్నవి త్రోసుకుంటూ వత్తు
కొంటూ''
(ఫిడేలు రాగాల డజన్)

''ఓహో ఏమిటీ - జీవప్రవాహం!
యంత్రాలమాదిరి మనుష్యులు
ప్రాణాలు పిడికిట పెట్టుకొని
గుండెల చేతబట్టుకొని
బలుసాకు వెలుక్కొంటూ
బతుకు బాటలపై త్రిక్కిరిసి
భుజాలు రాసుకొంటూ ఉన్మాదంతో
పోతున్నారు రాసుకొంటూ, పొత్తు
కొంటూ''
(పైలా పద్మిను)

పటాభి వెన్నెల్లో ఆధునిక నగరాన్ని వర్ణించ దలచుకున్నాడు. మద్రాసు చైనా బజారులో జాబిల్లి తగిలించబడి ఉన్నది. అడవిగాచిన వెన్నెల ఆధునిక నగరంలో. కడగంటి చూపయినా జాబిల్లి వంక లేదు. జనం పిచ్చి ఉబలాటంతో జీవ ప్రవాహం త్రిక్కిరిసి.

1942 లో విశాఖపట్టణమ్మీద జపాను 'లోహ విహంగాలు' ఎగిరి బాంబువృష్టి కురిపిస్తున్నాయి. విశాఖ ప్రజలంతా భయ పడుతూ ప్రాణాలు పిడికిట పెట్టుకుని, గుండెలు చేత బట్టుకొని బలుసాకు వెలుక్కొంటూబయల్దేరారు. లదీజీవప్రవాహం.

రోడ్డు మీది జన ప్రవాహమే సందర్భం

ఈ రెంటికీ సందర్భం వేరు. 'రోడ్డు మీద జనంప్రవాహంలా 'పోతున్నది' అన్నంత మేరకే సందర్భం. ఐనా పరాభిని చదివిన ప్రభావం ఆంధ్రమీద స్పష్టంగా కనబడుతునే ఉంది. అదిలో ఇది ప్రభావంగా కాక అనుకరణగా కనబడుతుంది. పై ఉదాహరణలో వాక్యాలకు వాక్యాలే పోలిక కనిపిస్తాయి.

''నా కన్నులందు మెరిస్కోపులు
మయిక్రాస్కోపు లున్నవి.''
(ఫిడేలురాగాలడజన్)

''నా ఆకర్షణల విశాల చక్షులన్
మెరిస్కోపులు చేసుకొని పరిశీలించు
చున్నాడ.''
(పైలాపద్మిను)

ఆంధ్ర సాహిత్యంలో కమ్మలను 'మెరిస్కోపులు'గా తొలిసారి పర్యాయించిమట్టాభి. మరిసారి ప్రయోగించింది ఆంధ్ర 'హాయి హీలు యాన, జీవప్రవాహం' వంటి సమాసాలు పట్టాభిలుండి- ప్రారంభమైనదే. ఆంధ్ర ప్రయోగించినదే. క్రమంగా ఆంధ్ర స్వతంత్రించాడు. తనకు పరిచయమున్న ఆంగ్లాది భాషల నుండి ఎన్నో తెలుగు రూపాలు 'ఇవండి' వంటి వాటిని సృష్టించాడు.

పరాభి సూత్రం

అతి నవ్య కవులు వైచిత్రిప్రియులు. 'ఏవిత్రమే సౌందర్యం సౌందర్యమే నిత్రం అన్నది నిళ్ళ సిద్ధాంతం. దీనికి ఆద్యుడు అస్కార్ వైల్డ్, ఆంధ్ర సాహిత్యంలో పట్టాభి నుండి ప్రారంభమై ఆంధ్రాదుల వరకు వస్తరించింది. ఈ అభిప్రాయాన్నే జలమాత్ర రుక్మిణీనాథ శాస్త్రి, ఆంధ్రలు 'ఆ స్కా రం వైల్డ్' అని ప్రయోగించడం కూడ జరిగింది. పటాభిలోని ఈ వైచిత్రి మాత్రమే ఆంధ్రను ఎక్కువగా ఆకర్షించింది. కళలన్నీ ప్రయోజనరహితమైనవని నిత్రమే కళల ప్రయోజనమనీ ఆస్కార్ వైల్డ్ ప్రవచనం. పటాభి ఈ సూత్రానికి కట్టుబడి ఉన్నాడు.

కాని ఆంధ్ర 'ఏవిత్రమే సౌందర్యం' అని నమ్ముతూనే 'ప్రజలక్షేమం కళే' అని విశ్వసించాడు. ఈ వైచిత్రి వస్తు, భావ, భాషాభి వ్యక్తీకరణలలో సాధింప ప్రయత్నించారు, అతి నవ్యతావాదులు. ఆ కోవలోనివాడు ఆంధ్ర. ఈమార్గంలో కూడ ఆంధ్రమీద శ్రీశ్రీ ప్రభావం కన్న పటాభి ప్రభావమే ఎక్కువ అనాలి. ఐతే పటాభి భాషలో ఈ వైచిత్రిని కృత్రిమంగా ప్రయోగించాడు. ''అన్యోన్య మగు, గద్దించి, స్వీట్ హార్ట్' అని ప్రాసేందుకు బదులు 'అన్‌యోన్ యుమగు, గిడ్‌దిచ్చి, స్వీట్‌హార్‌ట్' అని ప్రయోగించిన మాటలు కొల్లలుగా దొరుకుతాయి పటాభిలో. ఆంధ్ర ఈ పద్ధతిని స్వీకరించలేదు.

ప్రప్రంజేసుక, ముఖవిర్యరిని, కాళ్ళేటు, మద్రాస్పటి, దుస్సాధ్య కాంపటిక్షను వంటి నిన్నాళ్ళ ప్రయోగాలను దృష్టిలో ఉంచుకొనే ఆంధ్ర ప్రీడ మిచ్చిన, హామీదివర్జ్యాలు, మార్పుపుతు వంటి ప్రయోగాలు చేశాడు.

ఎర్ర కిరసనాయిలు వెలిగించే జాబిల్లి

'చైనా బజారులో తగిలించబడియున్న జాబిల్లి' వంటి ప్రయోగాలను చూసే 'ఎర్ర కిరసనాయిలుతో వెలిగించబడ్డ జాబిల్లి' అని ఆంధ్ర ప్రయోగించాడు.

అదిలో అనుకరణ కనబడుతున్నా అది ఎంతోకాలం సాగలేదు. పటాభి ప్రభావానికి లోబడినానే స్వతంత్రించాడు ఆంధ్ర. పటాభి టెక్నిక్‌ను అనుసరిస్తూనే కొత్త శిల్పాలను సాధించాడు ఆంధ్ర. పటాభి 'ఫీడేలు రాగాల డజన్'లో ఆధునిక నగర జీవనాన్నే కథ వస్తువుగా గ్రహించితే ఆంధ్ర 'సినీ వాల'లో ఆధునిక నగరాన్నే వస్తువుగా తీసుకున్నాడు. పద్ధతిలో, రచనారీతిలో శైలిలో ఈ రెండు గ్రంథాలకు పోలిక 'నగర వస్తువు' అన్న విషయాన్ని మించి ఎక్కడా కనబడదు. ఆంధ్ర ముద్ర స్వతంత్రతగా కావ్యం నిండా దర్శన మిస్తుంది. టి. ఎస్. ఇలియట్ అన్నట్లు అనుకరణ ఆనిర్మమే. కాని ఒరిజినాలిటీ ఎక్కడిసుండో ఊడిపడదు. పూర్వకవుల మీద అభివృద్ధిని మాత్రమే కవి సాధించ గలిగేది. ''పటాభి కవిత్వం చదివిన తర్వాతనే ఆంధ్రకు అసలేది అని చెప్పుకోడగ్గ సొంతగొంతు కుదిరింది'' అన్న శ్రీశ్రీ మాటలు నిజమనిపిస్తాయి.

—త్రిపురారి

వివేక వర్ధని

(రచయిత : శ్రీ చీమలకొండ ఉమా రామలింగమూర్తి. ప్రకాశకులు : శ్రీ హరీస్ పబ్లికేషన్స్, విజయవాడ—2. ప్రతులకు : న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్, ఏలూరు రోడ్డు, విజయవాడ —2. పేజీలు : 229. వెల: రూ. 4)

ఆధ్యాత్మిక విషయాలను, శాస్త్ర విజ్ఞానాన్ని విడివిడిగా అవగాహన చేసుకుంటున్న బుద్ధిమంతులకు ఈ 'వివేక వర్ధని' గ్రంథం వింతగా కనిపిస్తుంది. శాస్త్ర విజ్ఞానంతో ఆధ్యాత్మిక విషయాలను సమన్వయం చేసి, హేతువాదంతో రచయిత శ్రీ చీమలకొండ ఉమా రామలింగమూర్తి గారు ఈ గ్రంథాన్ని రచించారు కాబట్టి! ఈ గ్రంథంలో - 33 విషయాలపైన రచయిత విపుల వివరణ చేశారు. నాస్తికవాదం, హేతువాదం వితండవాదం అవుతున్న నేటి సమాజానికి ఆధ్యాత్మిక విషయాలను సిద్ధాంతీకరించి, శాస్త్రవిజ్ఞానంతో మేళవింపుచేసి ప్రాస్త్ర ప్రజాబాహుళ్యంతో ఆధ్యాత్మికవింత పట్టు ఆస్తి ఏర్పరుచుకుందని రచయిత తలపోశారు. దేవుడు, మతం, కర్తవ్యం, జీవనపథం, ముక్తిమార్గం—ఇవేగదా మానవాళికి సందేశ మిచ్చేవి! ఈ కృషిలో—కొన్ని, కొన్ని గొప్ప పుస్తకాల నుండి రచయిత ఉటంకించిన అభిప్రాయాలు చాలా విలువైనవి. మానవుడు—తాను చేస్తున్న వృత్తి ధర్మాన్ని ఎలా ఆచరించాలో రచయిత శ్లాఘనీయంగా పేర్కొన్నారు, ధర్మము, సత్సంగత్వము తెలుసుకొటంలో సాధనము, రామ కృష్ణుని బోధనము, చిత్త చికిత్స, మానవసేవ—మాధవసేవ, దేవుడు, ఉపనిషత్తులు, సార్థక జీవితము, శ్రేయోమార్గము—ప్రేయోమార్గము, హిందూ మతము, వివేక చూడామణి అనే శీర్షికలు తప్పకుండా చదవతగ్గవి. ఆదిశంకరులు, ఉపనిషత్ శ్లోకాలు, పోతన పద్యాలు, మహాభారతం పద్యాలు ఈ గ్రంథంలో ఎడనెడా పేర్కొనడంవల్ల ఆయా వ్యాసాలకు పుష్టి—తుష్టి కలిగాయి.

రచయిత శ్రీ ఉమా రామలింగమూర్తి గారు కర్మ సిద్ధాంతాన్ని ఎంతో విమర్శనా దృష్టితో వివరించారు. కేవలం భారతీయ గ్రంథాలనే గాక, పాశ్చాత్య గ్రంథాల లోని అంశాలను కూడా ఆయన తన వ్యాసాలలో తడిమారు. నైతిక మర్యాద అను ఎందుకు పాటించాలో కూడా ఈ గ్రంథం ఉద్బోధిస్తుంది.

-మయూరాక్షి

రచయితలకు

ఆంధ్రప్రభ అదివారం విజ్ఞాన పేదికకు వ్యాసాలు ఈ క్రింది చిరునామాకు పంపవలెను :

ఆంధ్రప్రభ
అదివారం విజ్ఞాన పేదిక
ఎక్స్‌ప్రెస్ సెంటర్,
దోమలగూడా,
హైదరాబాద్-29

పిల్లల్లాగానే మీ పైర్లుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే సర్వజని. భాస్వరం. పొటాషియం తగిన మోతాదులో పంటలకు వేయవలసి వుంటుంది.

భాస్వరం ఎక్కువగా అవసరమైన పైర్లకు. భాస్వరలోపంవున్న భూములకు మంచి ఎరువు విజయ్ 14.28.14.

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలకు పేరుపెన్నిన విజయ్ 14.28.14 ప్రాటిలేని ఎరువ